## పూర్తి సబ్సిడీపై పామాయిల్ మొక్కలు

జూలూరుపాడు, జూన్ 12: పూర్తి సబ్సిడీపై పామాయిల్ మొక్కలను రైతులకు ప్రభుత్వం అందిస్తున్నదవని ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఐదెకరాల పట్టా భూమి, దాని చుట్టూ ఫెన్సింగ్, నీటి వసతి ఉన్న రైతులకు వీటిని పంపిణీ చేస్తున్నదని వివరించారు. మూడేళ్లపాటు నిర్వహణ ఖర్చులను కూడా అందిస్తుందని పేర్కొన్నారు. కావాల్సిన రైతులు స్థానిక ఫీల్డ్ అసిస్టెంటునుగానీ, పంచాయతీ కార్యదర్శినిగానీ సంప్రదించవచ్చని సూచించారు.

## సేవకులకు అవార్డులు

పాల్వంచ, జూన్ 12: పాల్వంచ వాసవీ క్లబ్, వనిత క్లబ్ జోన్ మీట్ బుధవారం చైర్‌పర్సన్ జూలూరు మణి, బాధ్యుడు జూలూరి మల్లేష్ నిర్వహించారు. సేవా కార్యక్రమాలు నిర్వహించిన సభ్యులకు అవార్డులను బాధ్యుడు గంగిశెట్టి జగదీష్‌కుమార్ అందించారు.

## 'ఆ కమిటీతో సంబంధం లేదు'

కొత్తగూడెం అర్బన్, జూన్ 12: '1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల సమితి' పేరుతో కొత్తగా ఒక కమిటీని కొందరు ఏర్పాటు చేశారని, దానితో తమకు ఎలాంటి సంబంధం లేదని 1969 ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర స్వాతంత్ర్య సమర యోధుల సంఘం నాయకులు చెప్పారు. స్థానిక మార్వాడి సత్రంలో బుధవారం ఓ కార్యక్రమంలో వారు మాట్లాడారు. ఆ కమిటీ పేరుతోగల లెటర్ హెడ్‌లో తమ పేర్లు ముద్రించడంపై అభ్యంతరం తెలిపారు. ఆ కమిటీ లెటర్ హెడ్ నుంచి తమ పేర్లను తొలగించాలని వారు కోరారు. వి.శాంతిరాం, గెర్షోమ్, డి.వెంకటేశ్వర్లు, బండి నర్సయ్య, కనకయ్య, రాజయ్య, గంగుల రామారావు, ఠాకూర్ బాల్ రాం సింగ్, బుచ్చయ్య, అనంత రెడ్డి, సూర్య ప్రకాష్ రావు, ఆవుల కృష్ణ, ఉపేందర్, వెంకటేశ్వరరావు, సారయ్య పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుడికి సాయం

పినపాక, జూన్ 12: మండలంలోని గాండ్ల బయ్యారం గ్రామానికి చెందిన కిడ్నీ బాధితుడు వేణుగోపాల్‌కు మణుగూరుకు చెందిన 'జనం కోసం మనం' స్వచ్ఛంద సంస్థ బుధవారం రూ 5వేలు, 50 కేజీల బియ్యం అందించింది. సంస్థ అధ్యక్షుడు గూడూరు కృష్ణారెడ్డి, సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, బండారు సురేష్ పాల్గొన్నారు.

## నారాయణపురంలో అంగన్‌వాడీ బాట

అశ్వారావుపేట రూరల్, జూన్ 12 : మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో బుధవారం 'అంగన్‌వాడీ బాట' నిర్వహించారు. అశ్వారావుపేట ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్ పద్మావతి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఎందరో మహానుభావులు..
# అందరూ ప్రభుత్వ విద్యార్థులే..!

భద్రాచలం, జూన్ 12: ''వివిధ రంగాల్లో మహానుభావులుగా ఎదిగిన ఎందరెందరో.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే''నని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. స్థానిక నన్నపనేని మోహన్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, జగదీష్ కాలనీలోని ఎంపీయూపీఎస్‌లో బుధవారం బడి బాట కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. తాను కూడా కొర్రాజుల గుట్ట ఎయిడెడ్ పాఠశాలలోనే చదివినట్లు చెప్పారు. విద్యార్థులు ఇష్టంగా చదవాలని, జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో సకల సదుపాయాలు ఉన్నాయని, మధ్యాహ్న భోజనం ఉందని చెప్పారు. విద్యార్థులకు యూనిఫాం, పాఠ్య-నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఆయనను ఉపాధ్యాయులు సత్కరించారు. ఉపాధ్యాయులు తన్నీరు శ్రీనివాసరావు, ధనికొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య

భద్రాచలం, జూన్ 12: గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. పట్టణంలోని కూనవరం రోడ్డులో గల గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్‌తో కలిసి బుధవారం సందర్శించారు. అక్కడి సదుపాయాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు, అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, మహిళా ఉపాధ్యాయులు మాత్రమే ఉండేలా చూడాలని సూచించారు. బాలికల మానసిక స్థితిగతులను ఎప్పటికప్పుడూ పరిశీలిస్తూ, మనోధైర్యాన్ని నింపాలన్నారు. ఇంటిని మరిపించేలా వాతావరణాన్ని కల్పించాలని కోరారు. విద్యార్థినులకు అన్ని సదుపాయాలు కల్పించినట్లు పీవో చెప్పారు. ట్రైబల్ వెల్ఫేర్ డీడీ మణెమ్మ, డిగ్రీ, ఇంటర్ కళాశాలల వార్డెన్లు పార్వతి, లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలం, జూన్ 12: స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్‌ను సామాజిక సేవకుడు లయన్ గాదె మాధవరెడ్డి పంపిణీ చేశారు. ఆయనను ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సన్మానించారు.

రామవరం, జూన్ 12: పాఠశాలల పునఃప్రారంభమైన బుధవారం రుద్రంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను ప్రధానోపాధ్యాయుడు బాలాజీ పంపిణీ చేశారు.

పాల్వంచ రూరల్, జూన్ 12: మండలంలోని కేశవాపురంలోగల అమ్మ ఆదర్శ పాఠశాల తరగతి గదులను, రీడింగ్ కార్నర్‌ను ఎంపీవో నారాయణ బుధవారం ప్రారంభించారు. చిన్నారులకు హారతి ఇచ్చి స్వాగతం పలికారు. చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలను అందించారు. కిచెన్ గార్డెన్‌లో మొక్కలు నాటారు. ఏఈ యశస్విని, హెచ్‌ఎం. చంద్రకళ, మాజీ సర్పంచ్ బాలు, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.


భద్రాచలం: బల్లలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, పీవో


రామవరం: పాఠ్యపుస్తకాలు అందిస్తున్న హెచ్‌ఎం బాలాజీ


లక్ష్మీదేవిపల్లి: పాఠ్య పుస్తకాలు అందుకుంటున్న విద్యార్థులు

లక్ష్మీదేవిపల్లి, జూన్ 12: మండలంలోని శ్రీనగర్ కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను, ఏకరూప దుస్తులను హెచ్‌ఎం మేకల జ్యోతిరాణి, ఎంపీపీ భూక్యా సోనా పంపిణీ చేశారు. బడి బాట కరపత్రాలను ఆవిష్కరించారు. ఉపాధ్యాయుడు శౌరి ఇన్నయ్య, భవిత టీచర్లు స్వప్న, కల్యాణి, సుశాంత్, ఉపేందర్, రాజు, వెంకటేశ్వర్లు, చాంద్‌పాషా, మాధవి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

జూలూరుపాడు, జూన్ 12: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలను ఎంపీపీ లావుడ్యా సోని పంపిణీ చేశారు.

బూర్గంపాడు, జూన్ 12: మండలంలోని మోరంపల్లి బంజర ఎంపీపీఎస్‌లో విద్యార్థులకు పాఠ్య-నోట్ పుస్తకాలను ఎంపీడీవో జమాల్‌రెడ్డి, ఎంపీవో సునీల్‌శర్మ పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి భవాని, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ఎమ్మెల్యే జారె

చండ్రుగొండ/ అన్నపురెడ్డిపల్లి/ దమ్మపేట, జూన్ 12 : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. బుధవారం చండ్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల వసతిగృహంలో జరిగిన బడి బాట కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన ఉంటుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రతిరోజూ పాఠశాలలకు పంపితే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్, తహసీల్దార్ సంధ్యరాణి, ఎంఈవో సత్యనారాయణ, హెచ్‌ఎం నాబీద్, కేజీబీవీ స్పెషలాఫీసర్ ప్రియాంక పాల్గొన్నారు. అన్నపురెడ్డిపల్లి సాంఘిక సంక్షేమ గిరిజన బాలుర గురుకులం పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే జారె మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకు చదువే ప్రధాన మార్గమని, విద్యార్థులు చదువుల్లో రాణించాలని అన్నారు. తహసీల్దార్ జగదీశ్వర్ ప్రసాద్, ఎంపీడీవో మహాలక్ష్మి, ఎంఈవో సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి ఎమ్మెల్యే జారె పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ సోయం ప్రసాద్, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచాలి

టేకులపల్లి/ ఇల్లెందురూరల్, జూన్ 12 : ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ఉన్నందున అడ్మిషన్లు పెంచుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బుధవారం బోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలిరోజు పాఠశాల ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్స్, విద్య అందిస్తున్నందున ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం జగన్, డీపీఎం నాగజ్యోతి, ఏపీఎం రవికుమార్, సీసీ సునీల్, మాజీ సర్పంచ్ ఇర్ప లక్ష్మీనారాయణ, శేఖర్, రవికుమార్, వీరభద్రం, శ్రీనివాస్, సాంబశివరావు పాల్గొన్నారు. ఇల్లెందు మండలం పరిధిలోని జడ్పీహెచ్‌ఎస్ చల్లసముద్రం పాఠశాలలో ఎమ్మెల్యే కోరం విద్యార్థులకు యూనిఫాం, పాఠ్యపుస్తకాలను అందజేశారు. మండల ప్రత్యేకాధికారి కె.సూర్యనారాయణ, మండల విద్యాశాఖాధికారి పిల్లి శ్రీనివాసరావు, ఎంపీడీవో ధన్‌సింగ్, ఎంపీవో చిరంజీవి, ఏపీయం దుర్గారావు, వీవోలు, ఎస్‌హెచ్‌జీ గ్రూపు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.


చండ్రుగొండ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ


టేకులపల్లి : పుస్తకాలు,యూనిఫామ్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య


అశ్వారావుపేట రూరల్ : అంగన్‌వాడీ బాటలో సీడీపీవో రోజారాణి


పాల్వంచ రూరల్: అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎంపీవో నారాయణ

లిటిల్‌ఫ్లవర్స్ జూనియర్ కాలేజ్
2024 ఇంటర్ ఫలితాలలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి మార్కులతో
State 2nd 467 MD. Sana Thabassum H.T.No. 2444103093 MPC
State Top Marks 436 Vonteddu Glory H.T.No. 2444103633 BiPC
State Topper 489 MD. Arshiya Sultana H.T.No. 2444103058 CEC
MPC, BIPC, CEC, HEC, MEC, E/M & T/M
అడ్మిషన్లు జరుగుచున్నవి
మెడికల్ కాలనీ, భద్రాచలం
Cell : 9866810122, 9121183410

మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds
CHANGE OF NAME
★I, ANEES ZUBEDA (OLD NAME) D/o. RAHATUNNISA BEGUM, R/o. 9-4-199, Kasba Bazar, Khammam Urban Mandal, Khamam Dist, Telangana Changed MY NAME AS ANEESA ZUBEDA (New name), D/o. RAHATUNNISA.
KMM
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## పాల్వంచ మున్సిపల్ డీఈకి షోకాజ్ నోటీస్

పాల్వంచ, జూన్ 12: పాల్వంచ మున్సిపల్ డీఈ మురళీకృష్ణకు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని అదనపు కలెక్టర్‌ను కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల ఆదేశించారు. పాల్వంచలోని ప్రశాంత్‌నగర్ కాలనీలో బడి బాట కార్యక్రమంలో బుధవారం కలెక్టర్ పాల్గొన్నారు. ఆమె వద్దకు స్థానికులు వెళ్లి, తమకు చాలా రోజులుగా తాగునీరు అందడం లేదని ఫిర్యాదు చేశారు. దీనిపై మున్సిపల్ డీఈ మురళీకృష్ణను కలెక్టర్ వివరణ అడిగారు. తాగునీరు సరఫరా చేస్తున్నామని ఆయన బదులిచ్చారు. దగ్గరలోని కుళాయిని తిప్పినా నీళ్లు రాలేదు. దీంతో, డీఈపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యం వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. తనకు తప్పుడు సమాచారం ఇచ్చిన మున్సిపల్ డీఈకి షోకాజ్ నోటీస్ ఇవ్వాలని అదనపు కలెక్టర్ విద్యాచందనను కలెక్టర్ ఆదేశించారు.

## అడవిపంది ఢీకొని కార్మికుడికి గాయాలు

రామవరం, జూన్ 12: విధి నిర్వహణకు బయల్దేరిన కార్మికుడిని ఒక్కసారిగా అడవి పంది ఎదురుగా వచ్చి ఢీకొంది. అతడికి తీవ్ర గాయాలయ్యాయి. ఇది ఆలస్యంగా బుధవారం వెలుగులోకి వచ్చింది. సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5 ఇంక్లైన్ గని ఫ్రీ షిఫ్ట్ (ఉదయం 5.00 గంటల) డ్యూటీకి ఉద్యోగి శ్రావణ్‌కుమార్ బైక్‌పై వెళ్తున్నారు. ఇసుక కోన్ వద్ద ఒక్కసారిగా అడవి పంది వేగంగా వచ్చి బైక్‌ను ఢీకొంది. శ్రావణ్‌కుమార్ కింద పడిపోయాడు. ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో విధులకు వస్తున్న మిగతా కార్మికులు శ్రావణ్‌కుమార్‌ను అంబులెన్స్‌లో సింగరేణి ప్రధాన ఆస్పత్రికి తరలించారు. అతడి పరిస్థితి నిలకడగానే ఉంది. అటవీ ప్రాంతం మీదుగా వెళ్తున్న ఈ రహదారిలో విద్యుత్ దీపాలు తగినన్ని లేకపోవడంతో ఇలా తరచుగా అడవి జంతువులు ఎదురుగా వస్తున్నాయని కార్మికులు చెబుతున్నారు.అధికారులు స్పందించి తగినన్ని లైట్లు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు
### డీహెచ్‌ఎస్‌వో సూర్యనారాయణ

ఇల్లెందు రూరల్, జూన్ 12 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి, డీహెచ్‌ఎస్‌వో కె. సూర్యనారాయణ అధికారులకు సూచించారు. బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అన్నిశాఖల అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, శానిటేషన్ సిబ్బంది ఎప్పటికప్పుడు వార్డులు, వీధుల్లో చెత్తచెదారం నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఎంపీడీవో ధన్‌సింగ్, ఎంపీవో చిరంజీవి, ఏపీవో, పీఎస్‌లు, టీఏ స్‌లు, ఎఫ్‌ఏఎస్‌లు పాల్గొన్నారు. మండల పరిధిలోని మొండితోగు గ్రామ పంచాయతీని డీహెచ్‌ఎస్‌వో సూర్యనారాయణ సందర్శించారు. ఎంపీపీఎస్ పాఠశాలల్లోని విద్యార్థులకు బుక్స్‌తోపాటు యూనిఫాంలు ఇచ్చారా లేదా అని పరిశీలించారు. అనంతరం నర్సరీలను పర్యవేక్షించారు.


పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు పంపిణీ చేస్తున్న మండల ప్రత్యేకాధికారి

## 'కాసుల' చేపలు..!


ఐదు కిలోల చేపలను చూపుతున్న వేముల రాజు, చిన్న వీరయ్య

జూలూరుపాడు, జూన్ 12: ''మాకు 'కాసుల' చేపలు పడుతున్నాయ్'' అంటూ, మండలంలోని మత్స్యకారులు సంబురపడుతున్నారు. ఐదు కిలోలు, అంతకు మించిన బరువుగల చేపలు దొరుకుతున్నాయని, ఇవి తమకు కాసులు కురిపిస్తున్నాయని వారు చెబుతున్నారు. మండలంలోని కాకర్ల గ్రామ సమీపంలోని ఎర్రవాగు ప్రాజెక్ట్‌లో మత్స్యకారులు కొన్ని రోజులుగా చేపల వేట సాగిస్తున్నారు. గత ప్రభుత్వం ఏడాది క్రితం వంద శాతం సబ్సిడీపై ఈ చెరువులో మూడులక్షల చేప పిల్లలను వదిలింది. అవి పెరిగి పెద్దవి అయ్యాయి. బంగారు తీగ, బొచ్చె, కొర్రమేను పులస రకాలకు చెందిన చేపలు దొరుకుతున్నాయి. వీటి కోసం బుధవారం పెద్ద సంఖ్యలో జనం వచ్చారు.

## మూగ జీవాలు పట్టివేత



మణుగూరు టౌన్, జూన్ 12: మూగ జీవాలతో వెళ్తున్న వాహనాన్ని పోలీసులు పట్టుకున్నారు. సీఐ సతీష్‌కుమార్ తెలిపిన వివరాలు.. చర్ల, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల నుంచి గోదావరికి మీదుగా మణుగూరుకు తీసుకొచ్చి, అక్కడి నుంచి వాహనాల్లో హైదరాబాద్‌లోని కబేళాలకు తరలిస్తున్నారు. ముందస్తు సమాచారంతో నాలుగు వాహనాలను మంగళవారం రాత్రి స్థానిక కరెంట్ ఆఫీస్ వద్ద ఎస్సై ప్రసాద్ అడ్డుకున్నారు. అందులోగల 81 ఆవులు, 24 ఎద్దులను స్వాధీనపర్చుకున్నారు. వాటిని పాల్వంచ, తొర్రూరు గోశాలలకు తరలించారు. మణుగూరు, మోరంపల్లి బంజర, కోదాడ, హైదరాబాద్‌కు చెందిన ఎనిమిది మంది ముఠాగా ఏర్పడి మూగ జీవాలను కబేళాలకు తరలిస్తున్నారు. మణుగూరుకు చెందిన నిందితుడు అహ్మద్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండుకు తరలించారు. మూగ జీవాల తరలింపునకు ఉపయోగించిన నాలుగు వాహనాలను సీజ్ చేశారు.

## పంప్డ్ హైడల్ ప్రాజెక్టుపై సమీక్ష



కొత్తగూడెం సింగరేణి, జూన్ 12: ఇల్లెందు ఏరియా జవహర్‌ఖని ఉపరితల గనిలో ఏర్పాటు చేయనున్న పంప్డ్ స్టోరేజ్ హైడల్ ప్రాజెక్టుపై డైరెక్టర్ (ఈ అండ్‌ఎం) సత్యనారాయణ బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం సమీక్షించారు. ఈ ప్రాజెక్టుపై టాటా కన్సల్టెన్సీ ఇంజినీర్లు సమర్పించిన నివేదికపై అధికారలతో చర్చించారు. సింగరేణి సంస్థలో మూసివేసిన ఉపరితల గనుల ద్వారా జల విద్యుత్ ఉత్పత్తికి ప్రయోగాత్మకంగా ఇల్లెందు ఏరియాలోని జవహర్‌ఖని ఉపరితల గనిని ఎంచుకున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఇక్కడ పంప్డ్ స్టోరేజ్ హైడల్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేయబోతున్నామని అన్నారు. సౌర విద్యుత్ సాయంతో రాత్రి వేళ ఈ ప్రాజెక్ట్ నుంచి జల విద్యుత్ ఉత్పత్తి చేస్తామన్నారు. సీపీపీ జీఎం రవికుమార్, సోలార్ జీఎం జీఎస్ జానకిరాం, సర్వే జీఎం జైనుల్లాబుద్దీన్, పీపీడీ చీఫ్ ఎన్‌వీకే విశ్వనాథరాజు తదితరులు పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు



వివరాలు వెల్లడిస్తున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

అన్నపురెడ్డిపల్లి, జూన్ 12 : అంతర్రాష్ట్ర దొంగల ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం అన్నపురెడ్డి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జూలూరుపాడు సీఐ ఇంద్రసేనారెడ్డి ఆ వివరాలను వెల్లడించారు. మండల పరిధిలోని ఎర్రగుంటలో మంగళవారం రాత్రి ఎస్సై చంద్రశేఖర్ వాహనాలను తనిఖీ చేస్తుండగా కారులో ఆరుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ఎర్రగుంట, చండ్రుగొండ మండల పరిధి గ్రామాల్లో దొంగతనాలు చేశామని, గతంలో గుడివాడ పోలీస్‌స్టేషన్‌లో దొంగతనం కేసుల్లో జైలుకు వెళ్లివచ్చామని పేర్కొన్నారు. వారివద్ద నుంచి కారు, బైక్, రూ.1.44 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టుకు తరలించారు. సమావేశంలో అన్నపురెడ్డిపల్లి, చండ్రుగొండ ఎస్సైలు చంద్రశేఖర్, మాచినేని రవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చికెన్‌షాప్ వర్కర్‌పై దాడి

అశ్వారావుపేట, జూన్ 12 : చికెన్‌షాప్‌లో పనిచేస్తున్న వర్కర్‌పై బుధవారం యూనియన్ బాధ్యులు దాడికి పాల్పడ్డారు. వివరాల్లోకెళ్తే.. అశ్వారావుపేట పట్టణంలోని ఓ చికెన్ షాపు యజమాని కిలో రూ.200 అని బోర్డు పెట్టి విక్రయిస్తున్నాడు. మిగతా దుకాణాల్లో రూ.280 వరకు విక్రయిస్తున్నారు. ధర తగ్గించి చికెన్ విక్రయిస్తున్నట్లు సమాచారం అందుకున్న చికెన్‌షాపుల యూనియన్ సభ్యులు అక్కడకు వెళ్లి రూ.200 బోర్డును తొలిగించారు. షాపులో పనిచేస్తున్న శ్రీనివాసరావుపై దాడికి పాల్పడ్డారు. గాయపడిన శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## పశువుల లారీ పట్టివేత

టేకులపల్లి, జూన్ 12 : అక్రమంగా పశువులను తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. టేకులపల్లి ఎస్సై సైదా రవూఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రం తడికలపూడి క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు మంగళవారం రాత్రి వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నారు. కొత్తగూడెం రోడ్డు నుంచి వేగంగా వస్తున్న లారీని ఆపి తనిఖీ చేయగా 30 పశువులను గుర్తించారు. లారీలో ఉన్న షేక్ ఇస్మాయిల్, మహ్మద్ జికార్‌ఖాన్, షేక్ షకీల్‌పై కేసు నమోదు చేసి, పశువులను పాల్వంచ గోశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## మాజీ సీఎం వెంగళ రావుకు నివాళి

సుజాతనగర్, జూన్ 12: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు 25వ వర్ధంతిని బుధవారం సుజాతనగర్‌లో జలగం యువసేన నాయకులు నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## రాములోరికి నిత్య కల్యాణం

భద్రాచలం, జూన్ 12: భద్రాద్రి రామాలయంలోని బేడా మండపంలో స్వామి వారికి అర్చకులు బుధవారం నిత్య కల్యాణం నిర్వహించారు. హాజరైన 36 జంటలకు ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

## బీఏఎస్‌కు విద్యార్థుల ఎంపిక

భద్రాచలం, జూన్ 12: బెస్ట్ అవైలబుల్ స్కూల్(బీఏఎస్) పథకం కింద గిరిజన విద్యార్థుల ఎంపికకు ఐటీడీఏ ప్రాంగణంలోగల పీఎంఆర్సీ భవనలోని సమావేశ మందిరంలో బుధవారం పీవో, ఎమ్మెల్యే కలిసి లాటరీ తీశారు. దరఖాస్తు చేసిన మొత్తం 699 మంది గిరిజన విద్యార్థుల్లో కొందరిని లాటరీ ద్వారా ఎంపిక చేశారు. తల్లిదండ్రులు, ఎంపిక కమిటీ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ, ఎంఈవో సమ్మయ్య, ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవో నరసింహారావు, పర్యవేక్షకురాలు ప్రమీలాభాయ్, సిబ్బంది రామకృష్ణారెడ్డి, ప్రసాద్, రంగయ్య, శ్రీధర్ పాల్గొన్నారు.

## ఐటీఐలో ప్రవేశానికి రేపటి వరకు గడువు

బూర్గంపాడు, జూన్ 12: ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐలలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసేందుకు ఈ నెల 14వ తేదీ వరకు గడువు ఉందని స్థానిక కృష్ణసాగర్ ఐటీఐ ప్రిన్సిపాల్ లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. iti.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని, 10వ తరగతి ఉత్తీర్ణులయి, 1.8.2024 నాటికి 14 సంవత్సరాలు నిండిన వారు అర్హులని పేర్కొన్నారు.


## నిర్మాణ పనుల పరిశీలన

రామవరం, జూన్ 12: సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ జయశంకర్ మైదానం పక్కన 210 ఎండీ క్వార్టర్ల నిర్మాణ పనులను జీఎం (సివిల్) సూర్యనారాయణ బుధవారం పరిశీలించారు. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఏరియా జీఎం శాలెంరాజుతో వివిధ అంశాలపై చర్చించారు. ఏజీఎం (సివిల్) రామకృష్ణ, డీజీఎం (క్వాలిటీ) సూర్యనారాయణ, ఎస్ఈ అచ్యుతరామయ్య, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## పాఠశాలకు బల్లాల వితరణ

చండ్రుగొండ, జూన్ 12 : మండల పరిధిలోని సీతాయిగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఫారెస్ట్ అధికారులు బుధవారం ఐదు బల్లాలను వితరణ ఇచ్చారు. అటవీశాఖ కొత్తగూడెం డివిజనల్ మేనేజర్ టి.రాజేంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు చేయూతనందించాలనే సంకల్పంతోనే బల్లాలు అందజేశామన్నారు. హెచ్‌ఎం ఎండీ ఆరిఫ్, ఏపీసీ చైర్మన్ దుంప సమ్మక్క, మాజీ సర్పంచ్ భద్రయ్య, రాంబాబు, ఉపాధ్యాయులు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలి


పీవోకి వినతిపత్రం ఇస్తున్న డ్రైవర్లు

టేకులపల్లి, జూన్ 12 : కేవోసీ అంబులెన్స్ డ్రైవర్‌ను విచక్షణారహితంగా కొట్టిన టేకులపల్లి పోలీస్‌స్టేషన్ కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని కేవోసీ పీవోకి అద్దె వాహనాల డ్రైవర్ల యూనియన్ సభ్యులు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. ప్రాజెక్టు కార్యాలయంలో పీవో వి.శ్రీనివాస్‌ను కలిసి వారిలో డ్రైవర్లు, యూనియన్ నాయకులు ఉన్నారు.

## టేకు దిమ్మెలు పట్టివేత

చర్ల, జూన్ 12: అక్రమంగా తరలిస్తున్న టేకు దిమ్మెలను అటవీ శాఖ సిబ్బంది పట్టుకున్నారు. డీఆర్‌వో హత్యా తెలిపిన వివరాలు.. చర్ల ఫారెస్ట్ రేంజ్ తిప్పాపురం నుంచి చర్ల వైపు కలపను వాహనంలో అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతో అటవీ శాఖ సిబ్బంది అప్రమత్తమయ్యారు. దండుపేట వద్ద ఆ వాహనాన్ని అడ్డుకుని చర్ల అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. ఈ టేకు దిమ్మెల విలువ రూ.1,30,980 ఉంటుంది.